కరుణించమ్మా కనకదుర్గమ్మా..



ఒంగోలు గడియారం వీధిలో బ్రాహ్మణసేవా సమితి నిర్వహణలోని అనంత కోదండరామ స్వామి ఆలయంలో దుర్గామాత అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు



గంటాపాలెంలో పూజలు చేస్తున్న బాలినేని శచీదేవి



పెదకొత్తపల్లిలో సౌభాగ్యలక్ష్మి అలంకరణలో అమ్మవారు

ఒంగోలు మెట్రో: దసరా సందర్భంగా దేవీ శరన్నవ రాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయాల్లో అమ్మవార్లను విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు భారీగా పాల్గొని అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. ఒంగోలులోని గంటాపాలెంలో పాతాళేశ్వర స్వామి సహిత ప్రసన్న పార్వతీమాత దేవస్థానంలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సతీమణి బాలినేని శచీదేవి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీమాత అలంకరణలో కొలువుదీరిన దుర్గమ్మను దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు శచీదేవిని సన్మానించి అమ్మవారి శేషవస్త్రాలు అందించారు. డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, స్టాండింగ్ కమిటీ సభ్యుడు శాండిల్య, నాయకులు పాల్గొన్నారు.

పెదకొత్తపల్లిలో సౌభాగ్యలక్ష్మిగా అమ్మవారు...

మద్దిపాడు: మండలంలోని పెదకొత్తపల్లి గ్రామంలో శ్రీలక్ష్మి భూలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో అమ్మవారు ఆదివారం సౌభాగ్యలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుడు ఆగమ ప్రవర దివి వెంకటశేషాచార్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించారు.





ఈమనిపాలెం కాళికాదేవి కళారోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న ప్రజలు



నగరంలో ఊరేగింపుగా వస్తున్న కనకదుర్గ కళారం..

డ్వాక్రా సంఘాలకు సీఎం ప్రాధాన్యం

- మహిళా మార్ట్‌ను ప్రారంభించిన సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

మద్దిపాడు: డ్వాక్రా సంఘాల మహిళల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు తెలిపారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వైఎస్సార్ చేయూత మహిళా మార్టులు చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోతాయన్నారు. మద్దిపాడు సెంటర్‌లో ఆదివారం వైఎస్సార్ చేయూత మహిళా మార్టును స్థానిక ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, డీఆర్‌డీఏ, డ్వామా పీడీ టి.రవికుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలను గత ప్రభుత్వం దారుణంగా వంచిస్తే.. అప్పటి రుణాలను నాలుగు విడతలుగా డ్వాక్రా గ్రూపు సభ్యుల ఖాతాలకు జమ చేసి మాఫీ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. మద్దిపాడులోని మహిళా మార్టు అభివృద్ధి చెంది మిగిలిన మండలాలకు ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. డీఆర్‌డీఏ, డ్వామా పీడీ టి.రవికుమార్ మాట్లాడుతూ మండలంలోని డ్వాక్రా మహిళల కంట్రిబ్యూషన్‌తో మహిళా మార్టును ప్రారంభించామన్నారు. 1,385 గ్రూపుల సభ్యులు రూ.200 చొప్పున కంట్రిబ్యూషన్ చేశారన్నారు. గ్రూపుల సభ్యులు మార్టులోనే కొనుగోలు చేస్తూ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. అనంతరం సోమవారం ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ముందస్తు వేడుకలు నిర్వహించారు. డ్వాక్రా మహిళలు, డీఆర్‌డీఏ, వైఎస్సార్ కేపీ సిబ్బంది ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించారు. కార్యక్రమానికి హాజరైన డ్వాక్రా మహిళలకు ఎమ్మెల్యే తరఫున రూ.50 వేల విలువైన వస్తువులు కొనుగోలు చేయించి ఇవ్వాలిందిగా పీడీ రవికుమార్‌ను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మండవ అప్పారావు, నాయకులు మోరబోయిన సంజీవరావు, మజీద్, గుడ్లపాతల రవి, బెజవాడ రాము, బాలచంద్ర మౌళి, రాయపాటి రమేష్, సన్నపురెడ్డి రమణమ్మ, ఎంపీటీసీ బొమ్మల దేవదాసు, జేసీఎస్ కన్వీనర్ బత్తుల శ్రీనివాసరావు, బొమ్మల రామాంజనేయులు, మద్దిపాడు ఎంపీడీఓ కార్యాలయ ఏఓ సుబ్బారావు, ఏపీఎం నరేంద్రకుమార్, పలువురు సీసీలు, డ్వాక్రా మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారువేట వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పారువేట వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న తాతా బదరీనాథ్, తదితరులు

ఒంగోలు సిటీ: దసరా పారువేట ఉత్సవ వాల్ పోస్టర్‌ను సూపర్‌బజార్ చైర్మన్ తాతా బదరీనాథ్ ఆదివారం ఆవిష్కరించారు. సోమవారం సాయంత్రంలోపు 102 ప్రసాదాలతో ప్రత్యేక నివేదనలో భక్తులు పాల్గొనాలని కోరారు. బాల బాలికలకు అమ్మవార్ల పాత్రధారణ పోటీలు నిర్వహించున్నట్లు తెలిపారు. గెలుపొందిన వారికి బంగారు, వెండి బహుమతులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో పతంజలి యోగా పీఠ్ రాష్ట్ర ప్రెసిడెంట్ బాలసుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

హరిహరక్షేత్రంలో అమ్మవారికి విశేష పూజలు



హరిహరక్షేత్రంలో దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

చీమకుర్తి: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చీమకుర్తిలోని హరిహరక్షేత్రంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం దుర్గాదేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. సంతనూతలపాడులో అంకాలమ్మ తల్లి రథోత్సవం కన్నుల పండువలా సాగింది. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



సంతనూతలపాడులో అంకాలమ్మ రథోత్సవం

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆనాటి అధ్యాపకులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

నాగులుప్పలపాడు: మండలంలోని మాచవరం జెడ్పీ హైస్కూల్లో 2002-03 ఏడాదిలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అదే హైస్కూల్లో కలుసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుని సంతోషంగా గడిపారు. అప్పటి గురువులు విజయరాజ్, చలపతిరావు, కృష్ణారావు, హుమాయూన్‌బాషాలను ఘనంగా సన్మానించారు.

పారిశుధ్య పనుల ఆకస్మిక తనిఖీ

ఒంగోలు సబర్బన్: నగరంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు ఆదివారం తెల్లవారుజామున ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజువారీ శానిటేషన్ పనుల పర్యవేక్షణలో భాగంగా పారిశుధ్య కార్మికులు విధుల్లోకి రాగానే మొదట మస్టర్‌ను నమోదు చేస్తారు. ఆ తర్వాత ఎంతమంది విధుల్లో ఉంటున్నారు, ఎంత మంది విధులకు డుమ్మా కొడుతున్నారన్న అంశంపై కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. విధులకు హాజరుకాని సిబ్బంది గైర్హాజరును మస్టర్ రికార్డుల్లో నమోదు చేయించారు. అనంతరం ఇస్లాంపేట ఏరియాలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు.